# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[*Part II–Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*First day of the Eleventh Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 28th November, 1960*

The House met at Four of the Clock

[ *Mr. Speaker in the Chair* ]

QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### ANNOUNCEMENTS

*re : Panel of Chairmen*

*Mr. Speaker*: I have nominated the following to be the members of the panel of chairmen for the *Eleventh Session*:

1. Sıi P. Narasınga Rao
2. Srımathi T. Lakshmikanthamma
3. Sri P. Rajagopal Naidu
4. Sri Puchala Satyanarayana

*re : Committee on Petitions*

*Mr. Speaker :* I have nominated the following to be the members of the Committee on Petitions for the *Eleventh Session.*

1. The Deputy Speaker (Chairman)
2. Sri N. C. Seshadri
3. Sri J. B. Muthyala Rao
4. Sri B. Sankaraiah
5. Sri D. Kondiah Chowdary

## PAPERS LAID ON THE TABLE

### *1. Annual Reports on the working and affairs of the Singareni Collieries Co., Ltd.*

*The Chief Minister (Sri D. Sanjeevayya)*. "Mr. Speaker, Sir, I beg to lay on the Table a copy of the Annual Reports on the working and affairs of the Singareni Collieries Co., Ltd., the Audit Report and the comments upon or supplement to the Audit Report made by the Comptroller and Auditor-General of India thereto, for the years 1958 and 1959 respectively in compliance with section 639 (2) of the Companies' Act, 1956."

*Mr. Speaker*. Papers laid on the Table.

### *2. Annual Report and the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year ended 31-3-1960.*

*Sri D. Sanjeevayya:* "Sir, I beg to lay on the Table under section 38 (3) of the State Financial Corporations Act, 1951, a copy of the Annual Report and the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year ended 31-3-1960."

*Mr. Speaker:* Papers laid on the Table.

### *3. The Evacuee Interest (Separation) Andhra Pradesh Amendment Ordinance No. II of 1960.*

*The Deputy Chief Minister (Sri K. V. Ranga Reddy):* "Mr. Speaker, Sir, I beg to lay on the Table under Article 213 (2) (a) of the Constitution of India a copy of the Evacuee Interest (Separation) Andhra Pradesh Amendment Ordinance No. II of 1960."

*Mr. Speaker:* Papers laid on the Table.

### *4. The Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Ordinance, 1960.*

*The Minister for Forests, Fisheries and Animal Husbandry (Sri M. Pallam Raju):* "Mr. Speaker, Sir, I beg to lay on the Table under Article 213 (2) (a) of the Constitution of India a copy of the Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Ordinance, 1960 (Ordinance No. III of 1960.)

*Mr. Speaker:* Paper laid on the Table.

### 5. *Notification issued under section 11 (1) of the Motor Vehicles Taxation Act 1931.*

*The Minister For Education and Transport (Sri S. B. P. Pattabhirama Rao)* · "Mr. Speaker, Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Madras Motor Vehicles Taxation Act 1931 (Madras Act III of 1931) a copy of the Notification issued under section 11 (1) of the said Act published at page 378 of Part-I of the Andhra Pradesh Gazette, dated the 13th February, 1958."

*Mr. Speaker*: Paper laid on the Table.

### 6. *Copies of Notifications issued.*

*Sri S. B. P. Pattabhirama Rao* . "Mr. Speaker, Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Madras Motor Vehicles Taxation Act 1931 (Madras Act III of 1931) and under sub-section (2) of section 19 of the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) Act, 1952 (Madras Act XVI of 1952) copies of the Notifications issued under section 11 (1) and section 19 (1) of the respective Acts published at page 2158 of Part-I of the Andhra Pradesh Gazette dated the 30th June, 1960."

*Mr. Speaker*: Papers laid on the Table.

## PRESENTATION OF THE REPORT OF THE JOINT SELECT COMMITTEE ON THE HYDERABAD PREVENTION OF FRAGMENTATION AND CONSOLIDATION OF HOLDINGS (ANDHRA PRADESH EXTENSION AND AMENDMENT) BILL 1958.

*Sri K V. Ranga Reddy :* Mr. Speaker, Sir, I beg to present the report of the Joint Select Committee on the Hyderabad Prevention of Fragmentation and Consolidation of Holdings (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958."

*Mr. Speaker*: "*Report Presented.*"

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : ఇవాళ, రేపు బిల్సు తీసుకొని, ఎల్లుండినుంచి నదీజలాల తగాదా గురించి నాలుగు రోజులు చర్చ జరుపుతాము.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (దవనంపల్లి): అధ్యక్షా, బిల్సుఉన్నప్పుడు పది రోజులు ముందుగా మెంబర్సుకు పంపుట అవసరం. లేకపోతే వాటిని స్టడీ చేసి వచ్చుటకు చిక్కుగాఉంటున్నది. ఇంకొక ముఖ్యమైన విషయం అసెంబ్లీ లైబ్రరీలో ఆంధ్రస్టేట్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన బిల్సు reference కు అనుకూలంగా ఒక కోడ్ రూపంలో లేవు. Refer చేయాలంటే కష్టముగా ఉన్నది. భూసంస్కరణలు మొదలైన ముఖ్య శాసనాలకు సంబంధించి ఇతర రాష్ట్రాలలో ఏమి జరుగుతోందో తెలియుటలేదు అటువంటి ముఖ్యమైన శాసనాలు, రూల్సు మిగతా రాష్ట్రాలవాటితో comparative study చేయుటకు వీలు లేకుండా ఉంటోంది అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ : తప్పకుండ మన Acts, Bills ఉండవలసినదే తగినంత వ్యవధి మెంబర్సుకు యివ్వవలసినదే ఇతర రాష్ట్రాలలో జరిగే శాసనాల గురించి తెలుసుకొనుట కూడ అవసరమే. అవన్నీ study చేస్తేనేగాని చక్కగా శాసనాలు చేయుటకు వీలుండదు. గవర్నమెంటువారు శ్రద్ధ తీసుకొని చేయాలి. ఒక్క రోజులో అయ్యే పనికాదు కొంతకాలం పట్టుతుంది.

శ్రీ యస్.సి. శేషాద్రి (రాయదుర్గం). అధ్యక్షా, నదీజలాల పంపిణీ విషయం చర్చ జరుగుతుందని చెప్పినారు. ఇది చాల ముఖ్యమైన సమస్య కాబట్టి దీనిని గురించి యితర రాష్ట్రప్రభుత్వాలతో జరిగిన కరెస్పాండెన్సు, ఈ సమస్యకు సంబంధించిన తదితర వివరాలన్నీ మెంబర్సుకు సర్క్యులేట్ చేస్తే చాల అనుకూలంగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : అవన్నీ ఇదివరకే పత్రికలలో వచ్చినవి. అయినా గౌరవ మంత్రిగారు ఏమయినా చెబుతారా ?

నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి (శ్రీ ఎ సత్యనారాయణ రాజు) : అధ్యక్షా, కృష్ణా, గోదావరి నీటి పంపిణీ సమస్యపై చర్చకు నాలుగు రోజులు అవసరం లేదనుకొంటాను. కేవలం ఒక్క సబ్జక్టుపైన నాలుగురోజులు చర్చకు కేటాయించటం అనవసరం అనుకొంటాను. ఆ విషయాన్ని తమరు తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : కృష్ణా గోదావరి నీటి పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలు, ఇదివరకు జరిగిన పాత ఎగ్రిమెంట్స్ అన్నీ ముందుగా గౌరవ సభ్యులకు మంత్రిగారు అందజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణ రాజు : దానికి సంబంధించి, పూర్తి వివరాలతో కూడిన సుదీర్ఘమైన నోట్ గౌరవసభ్యులకు అందజేస్తాను. ఆ నోట్ చూసు

కొన్న తర్వాత, ఇంకా ఏమైనా వివరాలు కావాలని గౌరవసభ్యులు తలచినట్లయితే, తమ ఉపన్యాసాల్లో తెలిపితే, ఆ వివరాలనుకూడ అందజేస్తాను.

శ్రీ డి నరసయ్య : గౌరవసభ్యులందరికి స్పష్టంగా అర్థం అయ్యేందుకు వీలుగా మంత్రిగారు ఇచ్చే నోట్ తెలుగులో ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణ రాజు నదీజలాల పంపిణీ సమస్యపై, ప్రభుత్వం చేసిన ప్రకటనలు, నేను చెప్పిన వివరాలు అన్నీ, తెలుగు పేపర్స్ అన్నీ విపులంగా ప్రచురించినవి. తిరిగి తెలుగులో ఇప్పించమంటే ఇప్పిస్తాను.

శ్రీ కె యల్ నరసింహారావు (ఇల్లందు - జనరల్) తెలుగులో ఇప్పిస్తే మాకు ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ ఎ. సత్యనారాయణరాజు : అలాగే. తెలుగులో ఇప్పిస్తాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) : నదీజలాల పంపిణీ సమస్యపై నాలుగు రోజులుచర్చ జరపటంవల్ల అనవసరమైన అభిప్రాయాలకు తావు ఇస్తుంది నదీ జలాల సమస్యపై మనమందరము ఏకాభిప్రాయము కలిగి ఉన్నాము. ఇందులో వివాదాస్పదమైన అంశాలు లేవు. కాబట్టి దానిపై ఒక్కరోజు చర్చిస్తే సరిపోతుంది.

---- శ్రీ ఎ సత్యనారాయణ రాజు దానిపైన ఎవరూ మాట్లాడ కూడదనే ఉద్దేశ్యం కాదు. ఇది అభిప్రాయభేదంతో కూడిన సమస్య అయితే, నాలుగు రోజులేకాదు, ఐదు రోజులు చర్చించినా పరవాలేదు అందరూ ఏకాభిప్రాయం కలిగిఉన్న యీ సమస్యపై చర్చకు నాలుగురోజులు అవసరం లేదు. రెండు రోజులు చర్చిస్తే సరిపోతుంది

మిస్టర్ స్పీకర్ నదీజలాల పంపిణీ సమస్యపై మూడు రోజులు ఖచ్చితంగా చర్చ జరిపేటట్లు, నాలుగవ రోజుకూడ కొంత చర్చ జరిపి, ఇంకా టైమ్ మిగిలితే ఏవైనా బిల్స్ తీసుకోవచ్చునని అనుకొన్నాము. ఆ విధంగాచేద్దాము మనలోమనం ఒకరిమీద ఒకరు తగాదా పడకుండా, మనమందరము కలిసి ఒకే అభిప్రాయాన్ని ప్రకటించి, మనమందరము ఏకమై ఇతరులతో పోట్లాడవలసి ఉంటుంది. నదీజలాల పంపిణీ సమస్యపై (శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య గారు ఒక ఎడ్జర్న్మెంట్ మోషన్ ఇచ్చారు. నదీజలాల పంపిణీకి సంబంధించి గవర్నమెంట్‌వారు కొన్ని స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. ఆ విషయంలో అన్ని పార్టీలవారు పట్టుదలగా ఉన్నారు. గోపాలకృష్ణయ్యగారు నదీజలాల పంపిణీకి సంబంధించిన చర్చలో పాల్గొని, ఆ విషయాలపై మాట్లాడవచ్చును కనుక వారు ఇచ్చిన ఎడ్జర్న్మెంట్ మోషన్‌ను త్రోసివేస్తున్నాను.

శ్రీ ఏ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి) ఈ సభ రోజూ ఎన్ని గంటల నుండి ఎన్ని గంటల వరకు ఉంటుందండి ?

మిస్టర్ స్పీకర్ : ఇది వింటర్ సెషన్ గనుక, ఉదయం 9 గంటల నుండి ఒంటి గంటన్నర వరకు కూర్చుంటాము. డిశంబరు 11 వ తారీఖు వరకు యీ సమావేశము ఉంటుంది. నదీజలాల పంపిణీపై మంత్రిగారు ఉపన్యాసం ఇచ్చిన తరువాత అనధికార సభ్యులు శ్రీమతి అమ్మన్న రాజాగారు, స్వతంత్రపార్టీ నాయకులైన శ్రీ పి. రాజగోపాలనాయుడు గారు తీర్మానాలు ప్రవేశ పెడతారు. ఇద్దరి తీర్మానాలు దాదాపు ఒకే మోస్తరుగా ఉన్నవి ఆ తీర్మానాల మీద చర్చ ఉంటుంది. ఆ చర్చ ఎల్లుండి నుండి ప్రారంభమై నాలుగు రోజులు జరుగుతుంది. రేపు—మొదట ప్రయిమరీ ఎడ్యుకేషన్ బిల్లు తీసుకోబడుతుంది. నవంబరు 30, డిశంబరు 1, 2 తారీఖులలో కృష్ణా గోదావరి నదీ జలాల సమస్యపై చర్చ ఉంటుంది. డిశంబరు 3 వ తేదీన కూడ కృష్ణా గోదావరి నదీ జలాల సమస్యపై చర్చ జరిపి, ఇంకా టైమ్ ఉంటే, మనం వదలిపెట్టిన బిల్లులు తీసుకొని పూర్తి చేస్తాము డిశంబరు 5 వ తేదీ- ప్రజెంటేషన్ ఆఫ్ సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్. 5, 6, 7 తారీఖులలో మూడవ పంచవర్ష ప్రణాళికపై చర్చ ఉంటుంది 8 వ తేదీ ఉదయం మూడవ పంచవర్ష ప్రణాళికపై జరిగిన చర్చపై మంత్రిగారు జవాబు చెపుతారు ఆ రోజుననే సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌ను చర్చించటం, వోటు తీసుకోవటం జరుగుతుంది. 9 వ తేదీన ఎప్రొప్రియేషన్ బిల్స్, ఇంకా ఇతర బిల్స్ ఏవైనా ఉంటే అవీ తీసుకోబడతాయి. 10, 11 తారీఖులలో కరువుపరిస్థితులు, వరదలు మొదలైన అంశాలపై చర్చ ఉంటుంది. 11 వ తేదీ మధ్యాహ్నం మనం వెళ్లిపోదాము.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) . మైనర్ ఇరిగేషన్‌వర్క్స్, వాటి రిపేర్స్ పంచాయితీ సమితులకు జిల్లా పరిషత్‌లకు ట్రాన్స్‌ఫర్ చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉంది. అది చాలా ప్రధానమైన సమస్య. అధికాహారోత్పత్తి ప్రధానంగా మైనర్ ఇరిగేషన్ వర్క్స్‌పైన ఆధారపడిఉంది మైనర్ ఇరిగేషన్ పనులు సకాలంలో జరిగినపుడే పంటలు అధికంగా పండించటం సాధ్యం అవుతుంది. కాబట్టి మైనర్ ఇరిగేషన్ వర్క్స్‌ను చర్చించటానికి ఒక రోజో, ఒక పూటో కేటాయించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది చాల పెద్ద విషయం. కరువు కాటకాలు, వరదలు విషయం ఉన్నది. మూడవ పంచవర్ష ప్రణాళిక చాల ముఖ్యమైనది. వీళ్ళ విషయం చాల ముఖ్యమైనది. మన మంతా పోట్లాడుతున్నాం. 11 వ తారీఖు వెళ్ళి తీరాలి. Opposition వారు సభలు ఏవో పెట్టుకున్నారట. మళ్ళీ మనం జనవరిలో 17 నో ఎప్పుడో meet అవుదాము. అయినా చూద్దాం, ఎప్పుడో అప్పుడు.

శ్రీ జి. గంగారెడ్డి (మదుహోల్): మిడతల దండు విషయం.........

మిస్టర్ స్పీకర్ ఇవన్నీ అందులోనే ఉన్నాయి కరువు, మిడతలు తినిపోవడం, వరదలు, అతి వర్షాలు, వర్షాలు లేకపోవడం యివన్నీ కూడ అందులోనే చేరతాయి

శ్రీమతి సి అమ్మన్నరాజా (అత్తిలి) మాకు ఎట్లాగూ ఉద్యోగాలు లేవు అట్లా మీరు కూడ అంటే ఎట్లా ? అనుద్యోగం కాకుండా అనధికారం అనండి

మిస్టర్ స్పీకర్ · సరే, ఒప్పుకున్నాం సవరణ

## GOVERNMENT BILLS

### *(1) The Hyderabad Abnus Leaves (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959.*

**The Minister for Forests, Fsheries and Animal Husbandry (Sri M. Pallam Raju)*: Mr. Speaker, Sir, I beg to move:

"That the Hyderabad Abnus Leaves (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ ఎమ్. పళ్ళంరాజు . అధ్యక్షా, Hyderabad ప్రాంతంలో మాత్రమే ఈ బిల్లు అమలులో ఉన్నది. మొత్తం అంధ్రప్రదేశ్‌లో అమలులో లేదు. Contractors అడవులలోని బీడి ఆకులను కొని వర్తకులకు అమ్మడం జరుగుతూ ఉన్నది. వ్యాపారం చేసేవాళ్లు అడవులలో ఉండే ఈ ఆకులను తస్కరించే విధానాన్ని అరికట్టడం కొరకే ఈ బిల్లు విస్తరీకరణ చేయడానికి కారణం అయినదని మనవి చేస్తున్నాను. ఈ ఆకులు దొరికేది గవర్నమెంటుకు సంబంధించిన అడవులలోనే కాదు. ప్రయివేటు వ్యక్తులు భూములుగలవాళ్ళు కూడ ఈ వ్యాపారం చేస్తున్నారు ఈ ఆకుల వ్యాపారాన్ని అరికట్టి, దొంగతనం లేకుండా చేయడం కొరకే తెలంగాణాలో ఉండే బిల్లును ఆ ప్రదేశానికి కూడ విస్తరీకరణ చేస్తున్నాం. అమ్మకంలోను, కొనుగోలులోను, రవాణాలోను, అమ్మకంలోను, licence యివ్వడంలోను తెలంగాణా ప్రాంతంలో ఏ పద్ధతులు అమలులో ఉన్నవో అవన్నీ నియామకంగా ఏర్పాటుచేయబడుతవి. ఇది ప్రమాదకరమైన బిల్లు కాదు కాబట్టి యిది అంధ్రప్రదేశ్‌లో విస్తృతం కావడానికి సభ్యులందరు ఆమోదం తెలుపవలసిందిగా తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఇటువంటి క్రొత్త బిల్సు తీసుకువచ్చేటప్పుడు దానికి సంబంధించిన extracts ముందుగా supply చేస్తే

బాగుంటుంది ఆ బిల్లు copies దొరకడమే అసంభవంగా ఉంది ఆంధ్రప్రదేశ్ కు extend చేసినHyderabad Act Code లో దొరకడం లేదు ఈ పరిస్థితులలో వారు చెప్పినది విని అవును కాదు అనికూడ చెప్పలేనటువంటి స్థితిలో ఉన్నాము.

శ్రీ జి ఎల్లమందారెడ్డి (కనిగిరి) ప్రభుత్వం మంచి పనికే చేయవచ్చు. కాని ఆ బిల్లులో విషయాలేమో మేము యింతవరకు చూడలేదు అంతా అయోమయంగా ఉన్నది. ఇవ్వాళ్టికి వాయిదావేసి మాకు అవకాశం యిప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ రేపటి దాకా వాయిదా వేశాము

## *(2) The Indian Fisheries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959.*

******Sri M. Pullam Raju :* Mr. Speaker, Sir, I beg to move:

"That the Indian Fisheries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ ఎమ్. పళ్ళంరాజు : అధ్యక్షా, ఇంతవరకు యిది Madras Act గా ఉన్నది. Madras State లో మనం యిమిడి ఉన్నప్పుడు ఈ చట్టం అమలులో ఉన్నది. ఇప్పుడు దానిని తెలంగాణా ప్రాంతంలో కూడ ప్రవేశ పెడుతున్నాము.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు : నేను దీనిని select committe కి పంపిచాలని amendment పంపిచాను. ఇది చాల యిబ్బందులతో కూడిన బిల్లు. ఆంధ్ర దేశంలో దీనిని గురించి చాల ఆందోళన జరుగుతున్నది చేపలుపట్టే వారికి సదుపాయాలు లేకుండా యిబ్బందులు కలుగజేయడం, పెద్ద పెద్ద వలలకు 100 రూపాయల వరకు పన్ను వేయాలని ప్రభుత్వంవారు ఈ చట్టంలో నిర్ణయించడం జరిగింది. ప్రత్యేకించి సముద్రప్రాంతం ప్రజానీకానికి చాల యిబ్బందులు కలుగజేసే చట్టం అని మంత్రిగారికి కూడ తెలుసు. మంత్రిగారు యిది వరకు ఒకసారి మాట్లాడుతూ సముద్ర ప్రాంతంలో చేపలవల్ల జీవించే వారికి ఈ చట్టంవల్ల చాల యిబ్బందులు కలుగుతున్నాయని దానిలో చాల మార్పులు తీసుకు రావాలని సూచించడం జరిగింది. ఈ మధ్య మత్స్య పారిశ్రామికులు అనేక చోట్ల మహాసభలు జరిపి అనేక సూచనలు చేయడం కూడ జరిగింది. దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని కోరుతూ ప్రస్తుతం దీనిని రేపటికి వాయిదా వేయమంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : వాయిదా ఏమి లేదు హెచ్చుమంది సభ్యులు సెలక్టు కమిటీకి పంపించాలని అంటే అట్లే జరుగుతుంది. దానితో నాకు సంబంధం లేదు.

శ్రీ ఎన్ వెంకయ్య (అద్దంకి) అధ్యక్షా, ఇదివరకున్న శాసనంవల్లచేపలు పట్టేవారు అనేక నిర్బంధాలకు గురి అవుతున్నారు. సహజంగా వృత్తి సాగించుకోడానికికూడ ప్రతిబంధకంగా ఉంటోంది. వారు ఎక్కువ వ్యయంకూడ చేసుకోవలసి వస్తోంది. జాలరులకు, చేపల అభివృద్ధికి, చేపల పెంపకానికి ఉపయుక్తంగా ఉండే విధంగా సమగ్రమైన శాసనం తీసుకు రావలసి ఉంది లేదా సవరణలు అయినా సరిగా చేసుకోవలసిన అవసరం వుంది. అందువల్ల సెలక్టు కమిటీకి పంపించేందుకు మంత్రిగారు తప్పక అంగీకరిస్తారని విశ్వసిస్తున్నాను.

శ్రీ ఎమ్ పళ్ళంరాజు అధ్యక్షా, ఈ బిల్లు చేపలు పట్టే వలలమీద పన్ను వేయడంకోసం ఏర్పాటు చేయబడింది కాదు. 7 మైళ్ళ సముద్ర ప్రాంతంలో పెద్ద చేపలను పట్టేటప్పుడు విషం పెట్టడంగాని, తుపాకులతోగాని, లేక మందు సామానులతో గాని, లేక ఆనీళ్ళల్లో సున్నంకలిపి చంపడంగాని చేయకూడదనే టటువంటి బిల్లు యిది, తెలంగాణా ప్రాంతంలో ఎక్కడా కోస్తాలేదు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఒక్కటే స్టేట్ గనుక యిక్కడకూడ extend చేయడం మాత్రమే జరుగుతున్నది. కనుక Select Committee కి పంపించాలనే amendment ను withdraw చేసుకోవలసిందని ప్రతిపక్ష సభ్యులను వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

*Mr. Speaker:* The question is:

"That the Indian Fisheries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

The motion was adopted.

*Sri M. Pallam Raju*: Sri, I beg to move:

"That the Indian Fisheries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

*Mr. Speaker:* Motion moved

Pause

*Mr. Speaker*: The question is:

"That the Indian Fisheries (Andhra Pradesh

Extension and Amendment) Bill, 1959, be read a second time."

The motion was adopted.

*Sri Vavilala Gopalakrishnayya*: Sir, I beg to move :

"That the Indian Fisheries (Andhra Pradesh Extension and Amendment ) Bill, 1959, be referred to a Select Committee."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, 'ఈ బిల్లు యీ కారణములతో తీసుకు వస్తున్నాము, దీనియొక్క అవసరము యిది, అందువలన ఫలానా ఫలితములు కలుగుతవి' అనే విషయమేమీ కనీసం అబ్జెక్ట్సు అండ్ రీజన్సులో కూడా తెలియబరచలేదు మందు కలుపకుండాను, తుపాకీల బారి నుండి నిషేధించడానికి మాత్రమే తీసుకువస్తున్నట్లు మంత్రిగారు తెలియజేశారు. అదేగనుక యీ బిల్లుయొక్క పూర్తి ఉద్దేశం ఐనట్లయితే ఇది ఒక్క సముద్ర ప్రాంతం వరకే వర్తింపబడుతుంది, తెలంగాణా ప్రాంతంలో సముద్రప్రాంతమేమీ లేదు. అందువలన యిది ఆంధ్రప్రదేశమున్న కంతటికీ వర్తింపజేస్తున్నాము అన్నందువలన వొరిగేదేమీ లేదు. ఈ బిల్లును మొత్తము రాష్ట్రమునకంతటికి ఎక్స్టెండ్ చేయవచ్చునుగాని, సముద్రమును మాత్రము ఎక్స్టెండ్ చేయలేముగదా! సెలెక్టు కమిటీకి పంపినప్పటికి ప్రత్యేకంగా జరిగేదేమీ వుండదు—కాకపోతే అక్కడ యీ బిల్లులో ఏమివుంది అని వివరంగా ఆలోచించుకొనడానికి అవకాశంమాత్రం వుంటుందిగనుక దీనిని సెలెక్టు కమిటీకి పంపవలసిందిగా మిత్రులు కోరుతున్నారు. దీనిని సముద్రప్రాంతము వరకే కాదు · నదులకు, చెరువులకు కూడా వర్తింపజేస్తాము అంటే దానిని కొంత సీరియస్‌గా ఆలోచించడానికి వీలు వుంటుంది, ఎందుకంటే—సముద్రములో విషపదార్థము కలిపినప్పటికి అక్కడ నీళ్ళు ఎవరూ త్రాగడానికి ఉపయోగించరు గనుక కొంతవరకు ఫర్వాలేదు ; కాని నదుల, చెరువుల విషయం అలాకాదు. చెరువులలోను, నదులలోను యిటువంటి విషపదార్థములు కలియుట వలన ఎంతో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడే అవకాశమున్నది. కనుక యీ విషయమును ఆలోచించవలసిన అవసరమున్నది. దీనిని సెలెక్టు కమిటీకి గనుక పంపినట్లయితే అక్కడ యీ విషయములన్నీ వివరముగ ఆలోచించుటకు అవకాశ ముంటుందని చెబుతున్నాను. ఆ విషయమును ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన ముఖ్యమైన విషయాలైన అబ్జెక్ట్సు అండ్ రీజన్సుద్వారా తెలుసుకొనడానికి అవకాశ ముంటుందేమోనని ఆశించాము. తెలంగాణాలో కోస్తాప్రాంతము లేదుగనుక దీనిని ఎక్స్టెండ్ చేసినప్పటికి ప్రమాదమేమీ లేదని మంత్రిగారు చెప్పారు. కాని దీనిని విస్తృతం చేసినా, చేయకపోయినా కలిగే ఫలితం ఒక్కటే అయితే ఒక బిల్లును తీసుకువస్తున్నప్పుడు దానిని రాష్ట్రమునంతటికిని వర్తింప జేయవలసిన అవసరం వుంటుందిగనుక దీనిని విస్తృతం చేయడం విషయంలో మాకేమీ ఆక్షేపణ లేదు. అయితే యీ బిల్లువలన కలిగే లాభాలుగాని, అనర్థకములు గాని మాకేమీ తెలియబరచలేదు అందుకు సంబంధించిన సమాచారమేమీ మా ముందు లేదు ఆ సమాచారమేమీ యివ్వకుండా బిల్లును పాస్ చేయమని మొండిగా చెప్పడం సబబుగాదు. 'మొండి' గా అనే పదం పెద్దదే అయినప్పటికి దానినే ఉపయోగించవలసి వస్తున్నది, ఆ విధంగా చేయడం న్యాయంకాదు. కనుక దీనికి సంబంధించిన సమాచారము నంతయు అందించుటకు గాను దీనిని ప్రస్తుతము వాయిదా వేయడమో, అలా కాకపోయినట్లయితే, సెలెక్టు కమిటీకి పంపించడమో చేయవలసిందిగా తమను నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : స్టేట్మెంట్ ఆఫ్ అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ యిచ్చారు గదా

శ్రీ వి. విశ్వేశ్వరరావు : ఇచ్చారు. కాని, అందులో తగు సమాచారమేమీ లేదు.

మిస్టర్ స్పీకర్ : ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్లో మొత్తం బిల్లునంతా పొందుపరచడం సాధ్యంకాదు.

శ్రీ యం. పళ్ళంరాజు : అధ్యక్షా, యీ బిల్లు విషయంలో ఆందోళన పడవలసిన దేమీలేదు. ఇది ఆంధ్రప్రదేశమున కంతకు విస్తరింప జేయబడుతోంది. అంతేతప్ప, ఇందులో ప్రమాదకరమైన విషయమేమీ లేదని మనవి జేస్తున్నాను. కనుక సభ్యు లందరూ ఏమీ సందేహించకుండా తమయొక్క ఆమోదమును యివ్వవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు యీ బిల్లు సెలక్టుకమిటీకి పంపించవలయునా లేదా ? అను విషయముపై ఓటు తీసుకుంటాను.

The question is :

"That the Indian Fisheries (Andhra Pradesh

Extension and Amendment) Bill 1959 be referred to a Select Committee."

The amendment was negatived.

*Clause 2*

*Mr. Speaker :* The question is:

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

*Clause 3*

*Mr. Speaker :* The question is :

"That clause 3 do stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

*Mr. Speaker :* We shall take up Mr Rajagopal Naidu's amendment after clause 4. It is a new clause after clause 4.

*Clause 4*

*Mr. Speaker :* The question is:

"That clause 4 do stand part of the Bill."

The Motion was adopted.

Clause 4 was added to the Bill.

*Mr. Speaker .* Now, Sri Rajagopal Naidu may move his amendment.

**Sri P. Rajagopal Naidu:* Sir, I beg to move:

"In Section 3 of the Principal Act, at the end of sub-section (1) add after the words 'includes shell-fish', the words 'and Scale fish'."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : అధ్యక్షా, 'ఇండియన్ ఫిషరీస్ అక్టు' లో 'Fish includes Scale fish' అని ఉంది. హైదరాబాదుఅక్టులో 'and scale-

fish' అని ఉంది. ఇప్పుడు హైదరాబాదు ఆక్టును విత్ డ్రా చేస్తున్నాం కాబట్టి యీ స్కేల్ ఫిష్ అని కూడా మనం ఇందులో పొందుపరిస్తే మంచిదని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

*Sri M. Pallam Raju*. I accept the amendment, Sir.

*Mr. Speaker :* The question is :

In section 3 of the Principal Act, at the end of sub-section (1) add after the words 'includes shell-fiish', the words 'and Scale-fish'."

The amendment was adopted.

*Clauses 5 and 6*

*Mr. Speaker :* The question is:

"That clauses 5 and 6 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 5 and 6 were added to the Bill.

*Clause 7*

*శ్రీ కె యల్ నరసింహారావు అధ్యక్షా, ఇందులోని పదవక్లాజు ద్వారా హైదరాబాదు ఫిషరీస్ ఆక్టును రిపీల్ చేస్తున్నారు. అయితే యింతకుముందు మంత్రిగారు యీ బిల్లును ప్రవేశపెడుతూ, కొంతమంది మిత్రుల ప్రశ్నలకు సమాధానమును చెబుతూ ఇది సముద్ర ప్రాంతములో చేపలు పట్టే సందర్భములో కలిగే ఇబ్బందులను ఎదుర్కొనడానికి, తరువాత విషపదార్థములు కలుపుట, తుపాకులను కాల్చుట మొదలగువాటిని నిషేధించుటకు తీసుకు వస్తున్నామన్నారు. తెలంగాణా ప్రాంతములో అటువంటిదేమీలేదు. ఇక్కడి ఫిషరీస్ ఆక్టును రద్దుచేసిన తరువాత మరల ఏ మేరకు అయితే దానిని అక్కడ తీసుకువస్తున్నారో దానిని మాత్రమే వర్తింపజేసినట్లయితే బిల్లులోని యీ భాగము యొక్క పరిస్థితి ఏమిటో వివరించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఈ విషయమును గురించి ఒక మాట సమాచారముగా చెబుతాను. సెంట్రల్ ఆక్టులో గాని, హైదరాబాదు ఆక్టులో గాని, లేదా ఆంధ్ర సవరణ చట్టములో గాని అసలు యివన్నీ- చెరువులు మొదలగునవి కలిసియే (ఇంక్లూడ్ అయి) వున్నవి. అందులో అటువంటి భేద మేమీ ఎక్కువగా లేదు. నేను ఆ చట్టముల నన్నింటిని చదివాను. హైదరాబాదు

ఆక్టులో వున్నది, దీనిలో లేనిది ఒక్క స్కేల్ ఫిష్ విషయం మాత్రమే. అది ఇప్పుడు పొందుపరచబడినది అని సమాచారముగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : హైదరాబాదు ఆక్టు అంతా ఇందులో పొందుపరచ బడినది గనుక యింకొక మాట కూడా చేరింది గనుక అది పోవలసిందే. రెండు ఆక్టులు వుండడానికి వీలులేదు గనుక అది కరక్టే.

*Mr. Speaker :* The question is :

"That clause 7 do stand part of the Bill"

The motion was adopted.

Clause 7 was added to the Bill.

*Clause 1*

*Sri M. Pallam Raju :* Sir, I beg to move :

"In clause 1 of the Bill, for the figures '1959', substitute the figures '1960'."

*Mr. Speaker* : Amendment moved

(Pause)

*Mr. Speaker :* The question is :

"In clause 1 of the Bill, for the figures '1959', substitute the figures '1960'."

The amendment was adopted.

*Mr. Speaker :* The question is :

"That clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, as amended, was added to the Bill.

*Preamble*

*Sri M. Pallam Raju* : Sir, I beg to move :

"In the enacting formula, for the word 'Tenth', substitute the word 'eleventh'.

*Mr. Speaker :* Amendment moved. (Pause)

*Mr. Speaker* : The question is :

"In the Enacting formula, for the word 'tenth', substitute the word 'eleventh'.

The amendment was adopted.

*Mr. Speker* : The question is :

"That the Preamble, as amended, do stand part of the Bill."

The motion was adopted.

The Preamble, as amended, was added to the Bill.

*Sri M. Pallam Raju :* Sir, I beg to move :

"That the Indian Fisheries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, as amended be read a third time and passed."

*Mr. Speaker :* Motion Moved.

(Pause)

*Mr. Speaker* · The question is :

"That the Indian Fisheries (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, as amended be read a third time and passed."

The motion was adopted.

*Mr. Speaker :* Now, the Bill will go before the Council.

## *The Madras Live Stock Improvement (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959.*

**Sri M. Pallam Raju :* Sir, I beg to move :

"That the Madras Live Stock Improvement (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ ఎం. పళ్లంరాజు : ఈ బిల్లు ఆంధ్రప్రాంతంలో అమలులో నున్నది.

"The Madras Live Stock Improvement (Andhra Pradesh

Extension and Amendment) Bill, 1959 ను 1960 గా మార్చి యిప్పుడు సభముందు ప్రవేశపెడుతున్నాను. మద్రాసు చట్టంగా ఆంధ్రప్రాంతంలో అమలులో నున్నదే. దానిని యీ ప్రాంతానికి కూడ విస్తరీకరణ చేస్తున్నాము. దీని నందరూ ఆమోదించి పాస్ చేయవలసినదిగా కోరుతున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : Live stock Improvement కోసం బిల్లు తెచ్చారు. Castrations కు సంబంధించి అందులోవున్న ప్రొవిజన్స్ ఉన్నాయి. మిగతా విషయాలనుకూడ జోడించి తేవడానికి ప్రయత్నం చేసి నట్లయితే మంచి దనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్ . Statement of Objects and Reasons లో 'The Madras Live-stock Improvement Act, 1960' అని వున్నది. ఇప్పుడు పేరేమీ మార్చలేదు ఆ పేరుతోనే ఉన్నది. అది ఆంధ్రప్రాంతంలో అమలులో ఉన్నది. దానినే తెలంగాణాకు కూడ విస్తరింపచేస్తున్నా మన్నారు. కొత్త విషయాలేమీ లేవు. వేరే కొత్త విషయాలు రావాలంటే వేరే సవరణల రూపంలో రావాలికాని యిప్పుడేమీ లేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు Castration అనేది మైనరు పాయింటు. దీనికి live stock improvement అని పెద్దపేరు పెట్టారు. Castration ఒకటే తెచ్చి live stock development అనడంవల్ల వచ్చేలాభం ఏమి ఉంటుంది ? Live-stock Development అనేది ఇంగ్లీషువారి కాలంనుంచీ ఉన్నది. అప్పటినుంచీ దృక్పథాలు మారినవి. Live stock improvement కు సంబంధించిన అన్ని విషయాలతో బిల్లు తేవాలికాని ఒక్క Castration కు సంబంధించి మాత్రం తెస్తే ప్రయోజన మేముంటుందో నాకు అర్థం కావడంలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు uniformity కోసం తెలంగాణాకు కూడ extend చేస్తున్నారు. తక్కిన విషయాలు ప్రభుత్వం గాని, మీరుగాని తరువాత ఆలోచించవచ్చు. ఇప్పు డిందులో ఏమీలేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు . చిన్న చిన్న బిల్లులు తెచ్చి అదే పనిగా యిక్కడ చర్చించడంకంటె అన్ని విషయాలతో కూడిన బిల్లు తెస్తే మంచిది. ఈ బిల్లును 1959 లో draft చేశారు. Redraft చేయడానికి ప్రభుత్వానికి అవకాశం ఉండినది. Live-stock ను develop చేయడానికి సమగ్రమైన బిల్లు ఉండాలికదా. అసలు యిది మద్రాసు ఆక్టు కూడా కాదు. 1866 లోనో 1886 లోనో బ్రిటిషు వారు చేసిన చట్టం. మద్రాసువారు దానిని amend చేసి formal గా adopt చేయడం జరిగింది. ఇప్పుడుకూడ 1866 లోనో 1886 లోనో చేసిన దానికి formal గా adopt చేయడమేనా ?

మిస్టర్ స్పీకర్ : మొదట ఉన్నదానిని తేవడం, ఆ తరువాత సవరణలు వస్తాయి యూనిఫార్మిటీ ఉండాలి కదా !

శ్రీ పి. రాజగోపాలనాయుడు · Uniformity యే కాకుండా substance కూడ మంచిది ఉండాలి కదా ! ఈ నాటి పరిస్థితుల కనుగుణంగా తగు మార్పులతో లేకపోతే యీ బిల్లు ఎందుకు ? దీనిని మంత్రిగారు consider చేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ తరువాత మంత్రిగారైనా సవరణలు తెచ్చి మార్చవచ్చు. మీరు కూడ ఉపన్యాసాలలో చెబుతూ వుండవచ్చు అపోజిషన్ వారైనా ప్రభుత్వ దృష్టికి తెస్తే, మార్పులొస్తాయి ఇప్పుడు మాత్రం ఆంధ్రలో అమలులో వున్న బిల్లును తెలంగాణాకు extend చేయాలని తెచ్చారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు అధ్యక్షా, ఇదివరకు వచ్చిన ఒక ఆర్డినెన్సు ద్వారా ఆంధ్రలో అమలులో వున్న చట్టాలన్నీ తెలంగాణాలో ఉన్నట్లుగానే ఒక విధంగా పరిగణించడం జరుగుతోంది. అందువల్ల దీనిని తొందరపడి తేకపోయినా యిబ్బంది లేదు. Cattle ను అభివృద్ధి చేయడానికి మనం అనేక పద్ధతులవలం బిస్తున్నాము. Cattle insurance కావాలని, రక్షణ కావాలని, వ్యవసాయంలో అని ప్రధానమైనవని చెబుతూ వుంటాము. ఇప్పుడు యీ చట్టాన్ని తెలంగాణాకు apply చేయకూడదని మా అభిప్రాయం కాదు. కాని పశురక్షణ కోసం సమగ్ర చట్టం కావాలని పెద్ద ఆందోళన ఉన్నది. ఇది 1940 వ సం. లోని చట్టం. 1886 లో మొదట యీ చట్టం చేయబడింది. ఇప్పుడున్న పరిస్థితులు ఆ నాడు లేవు. దేశసౌభాగ్యానికి రైతు వెన్నెముక, రైతులను నిలబెట్టేది పశువులే అని చెబుతూ సమగ్రచట్టం తేకపోవడం భావ్యం కాదు. ప్రస్తుతం యీ చట్టం తేకపోతే తెలంగాణాలో ఏదైనా ప్రత్యేకమైన యిబ్బంది వస్తే దానిని గురించి ఆలోచించవచ్చు కాని ప్రస్తుతం యీ బిల్లును ఆపుచేయాలని నేను మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈ బిల్లును ఏమి చేయమన్నారు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రస్తుతానికి వాయిదా వేయాలి, లేదా మానివేయాలని నా ఉద్దేశం. ఈ బిల్లు ఒక విధంగా ప్రభుత్వ పాలసీకి అనుకూలంగానే ఉంది. డిపార్టుమెంటునుకూడా animal husbandry అని అంటున్నారు కాని cattle development అనేది లేదు. ఈ husbandry అనే దృక్పథం మార్చకపోతే లాభం లేదు. ఇదివరకు ఉండే బ్రిటిషు ప్రభుత్వం వారికి కావలసిన పశువులను తీసుకుపోవడానికి వీలుగా ఈ బిల్లును పెట్టారు.

మద్రాసు రాష్ట్రంలో దానిని అదేవిధంగా అన్వయించారు ఆంధ్రలో కూడ అల్లే అన్వయించారు ప్లానింగ్‌కు సంబంధించి అన్వయించకుండా ఆ carica-ture నే తీసుకువెడుతున్నాం Animal Husbandry డిపార్టుమెంటు అంటున్నారే తప్ప వెటర్నరీ డిపార్టుమెంటు అని కూడా అనడం లేదు పాత విధానాన్ని మార్చకపోతే ప్రయోజనంలేదు ఆ విధంగా మార్చి cattle development కు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

*శ్రీ ఎన్. వెంకయ్య : అధ్యక్షా, ఇది ఒక చిన్న విషయానికి సంబంధించిన బిల్లు. పశువుల అభివృద్ధికై శాస్త్రీయంగా అనేక మార్పులు వస్తున్న రోజులలో అభివృద్ధి పేరుతో పాత బిల్లును అదేవిధంగా వర్తింప జేయడం అంత సమంజసం కాదు సమగ్రంగా ఆలోచించి పశు అభివృద్ధికి ఏ విధానాలు అవలంబించాలో పొందు పరుస్తూ ఒక బిల్లును వచ్చే సమావేశానికైనా తీసుకురావలసిందిగాను ఈ బిల్లును ఇప్పుడు మానుకోవలసిందిగాను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం పళ్ళంరాజు అధ్యక్షా, ప్రతిపక్షులు opposition for opposition sake మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది సమగ్రమైన శాసనం తీసుకురావడం విషయంలో కాని, అందుకు ప్రభుత్వం చేసే ప్రయత్నాలలో కాని రైతును ఏ విధంగాను యిబ్బంది పెట్టే అవకాశం లేదు. Livestock improvement కు వీలుగా జబ్బుగా ఉండి, పశు అభివృద్ధికి అపకారంగా ఉండే విత్తనపు పోతులను నిర్మూలన చేయడానికి, prevention కోసం తీసుకు రాబడ్డ బిల్లు ఇది. డైరీ ఫార్మింగ్ కోసం తెచ్చిన బిల్లు కాదు. శ్రీ వెంకయ్య గారు కాని, రాజగోపాలనాయుడుగారు కాని వచ్చే సెషన్‌లో సమగ్రమైన బిల్లు తెస్తే ప్రభుత్వాని కేమీ అభ్యంతరం లేదు రైతును ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం ఇందులో ఏమీ లేదు. విత్తనాన్నిబట్టి పశుసంతతి తరిగిపోయే విధంగా ఉండడానికి castration కోసం వెటర్నరీ సర్జెన్సుకు అధికారం యిచ్చే బిల్లు మాత్రమే ఇది. ఇది ఆంధ్రలో ఉన్నది. దయచేసి దాని మొదటి రీడింగ్ అంగీకరించాలని కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is:

"That the Madras Livestock Improvement (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

The motion was adopted.

*Sri M Pallam Raju :* I beg to move :

"That the Madras Livestock Improvement (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

*Mr. Speaker* Motion moved.

(Pause)

*Mr. Speaker* · The question is :

"That the Madras Livestock improvement (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time "

The motion was adopted.

*Clauses 2 to 7*

*Mr. Speaker :* The question is :

"That Clauses 2, 3, 4, 5, 6 and 7 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2, 3, 4, 5, 6 and 7 were added to the Bill.

*Clause 1*

*Sri M Pallam Raju :* I beg to move :

"That in Clause 1 of the Bill, for the figures "1959", substitute the figures "1960".

*Mr. Speaker :* Amendment moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"That in clause 1 of the Bill, for the figures "1959", substitute the figures "1960".

The amendment was adopted.

*Mr. Speaker :* The question is :

That Clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, as amended, was added to the Bill.

*Enacting Formula*

*Sri M. Pallam Raju* I beg to move :

"In the Enacting Formula, for the word 'tenth', substitute the word 'eleventh'.

*Mr. Speaker :* Amendment moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"That in the Enacting Formula, for the word 'tenth', substitute the word 'eleventh'.

The amendment was adopted.

*Mr. Speaker :* The question is :

"That the Enacting Formula, as amended, do stand part of the Bill."

The motion was adopted.

The Enacting Formula, as amended, was added to the Bill.

*Sir M. Pallam Raju :* I beg to move :

"That the Madras Livestock Improvement(Andhra Pradesh Extension and Amendment) Bill, 1960, be read a third time and passed."

*Mr. Speaker* . Motion moved.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, సమగ్రమైన బిల్లును ప్రతికక్షులు తెస్తే ఆమోదిస్తామని మంత్రిగారు అన్నారు. ఒక బిల్లు తెస్తే ఆ బిల్లు నిర్బంధం కోసమే తెస్తారనుకోడం, మంత్రిగారువంటివారు దానిని చెప్పడం నాకు ఆశ్చర్యకరంగా ఉంది. ఏ బిల్లు తెచ్చినా అభివృద్ధికోసమే తెస్తారు. మేము ఒక నాన్ అఫీషియల్ బిల్లును యీ విషయమై తెస్తాము. దానిని మంత్రిగారు చర్చకు allow చేస్తే చాలా సంతోషిస్తాము.

*Mr. Speaker :* The question is :

"That the Madras Livestock Improvement (Andhra Pradesh Extension and Amendment) Bill, 1960 be read a third time and passed."

The motion was adopted.

## *The Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959.*

**Sri M. Pallam Raju :* Sir, I beg to move :

"That the Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959 be read a first time."

*Mr. Speaker* Motion moved.

శ్రీ యం. పళ్ళంరాజు అధ్యక్షా, యీ బిల్లు యీ రకమైన గుర్రాలు, గాడిదలు, కంచరగాడిదలు వగైరాలకోసం ఏర్పాటు చేయబడింది. ఈ రోగం ఇతర దేశాలనుంచి మనదేశానికి వస్తున్నది అది ఎక్కువగా విస్తరణ కాకుండా ఉండడానికి కొన్ని పవర్స్ ప్రభుత్వం చేతుల్లో పెట్టుకొంటున్నది. దానిని ఆమోదించాలని కోరుతున్నాను.

*Mr. Speaker* : The question is :

"That the Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendmet) Bill, 1959 be read a first time."

The motion was adopted.

*Sri M. Pallam Raju :* I beg to move :

"That the Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

*Mr. Speaker* : Motion moved.

(Pause)

*Mr. Speaker* : The question is :

"That the Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

The motion was adopted.

### *Section 2 of the Principal Act.*

**Sri P. Rajagopala Naidu* : I beg to move :

"In Section 2 of the Principal Act, in sub-section (1) after the words "Glanders or Farcy", add the words "or Surr or Epizootic Limpangitis."

*Mr. Speaker* : Amendment moved.

శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రిన్సిపాల్ అక్టుకి సవరణ ఉంది. "glanders or farcy" అనే మాటల తరువాత హైద్రాబాదులో స్థానికంగా ఉండే వ్యాధులైన "or Surra or Epizootic Limpangitis" జత చేర్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. పళ్ళంరాజు : అది అంత ప్రమాదకరమైనవి కాకపోవడంచేత fungus diseases లో చేర్చలేదనుకుంటాను చాలా దోమ్మవల్ల చచ్చిపోతూ వుంటాయి, ప్రమాదకరమైనవని glanders or farcy ని extend చేసి ఉంటారు.

శ్రీ పి రాజగోపాలనాయుడు· మొట్టమొదట ఫారిన్ డిసీజెస్ కొన్ని చేర్చారు ఇంగ్లీషువారుండే కాలంలో, హైదరాబాదులో స్థానికంగా వున్న "surra", "epizootic limpangitis" వ్యాధులు చాల ప్రమాదకరమైనవి include చేశారు. దీనిని గురించి తెలంగాణాలో కొంతమందిని తెలుసుకున్నాను హైదరాబాదు చట్టంలో ఉన్నది. ఆ చట్టం విత్ డ్రా అయిపోతున్నది. కనుక తప్పని సరిగా చేరిస్తే మంచిదని మంత్రిగారిని సవినయంగా కోరుతున్నాను.

శ్రీ యం పళ్ళంరాజు : టెక్నికలు పీపులు అది అంత ప్రమాదకరమని అనుకోక పెట్టలేదేమో. అయినప్పటికీ అది ఉన్నప్పటికీ ప్రమాదం లేదు. కాని ఓనర్సుకి ప్రమాదకర మవుతుందేమో ఆలోచించవలసినదిగా మనవి చేసుకుంటున్నాను, అందుచేత వారు చెప్పినవి రెండూ చేర్చవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను.

*Mr. Speaker :* The question is :

"In Section 2 of the Principal Act in sub-section (1), after the words "Glanders or Farcy", add the words "or Surr or Epizootic Limpangitis"."

The amendment was negatived.

*Mr. Speaker :* The question is :

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

*Section 12 of the Principal Act.*

**Sri P. Rajagopal Naidu* : Sir, I beg to move :

"In Section 12 of the Principal Act for sub-section (1), the following shall be substituted".

"Any person whose horse shall have been seized as being diseased may prefer a complaint against the seizure at any time within ten days from the date thereof, to any Magistrate.

The complaint may be either verbal, in which case the substance of it shall be taken down in writing by the Magistrate, or written upon plain paper and shall be preferred by the complainant in person, or by an agent personally acquainted with the circumstances.

If on examination of the complainant or his agent the Magistrate shall see reason to believe the complaint to be well founded, he shall summon the party complained against; and shall proceed to make a summary enquiry into the case.

If the seizure be adjudged illegal, the Magistrate shall award to the complainant such damages as he may deem to be a reasonable compensation for any loss or injury sustained from the unlawful seizure, together with all expenses incurred by the complainart in procuring the release of the horse; or if the horse has not been released the Magistrate, in addition to the award of damages shall make an order for their release, and shall direct that the expenses leviable under this Act shall be paid by the party who made the seizure and that party shall be punishable with imprisonment for a term which may extend to 6 months or with fine which may extend to Rs. 500 or with both".

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఎవరైనా తన బాధ్యతను దుర్వినియోగం చేస్తే పనిష్మెంటు యివ్వాలని ప్రిన్సిపల్ ఆక్టులో ఉంది పనిష్మెంటు యివ్వడమే కాదు, అందులో వెకూనా ఉంది అంతకు ముందు కేసులు డిస్మిస్ అయి పోయాయి గుర్రాన్ని వెనక్కు తీసుకునిపోవడానికి ప్రొవిజను లేదు. నేను యిచ్చిన సవరణలో ఏ ప్రాపర్టీ స్వాధీనం చేసుకున్నారో దానిని తిరిగి యిచ్చే ప్రొసీజరు ఇంక్లూడు చేశాను.

మిస్టర్ స్పీకర్ · ఒక విచారణ పెట్టమంటారన్నమాట.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : కేటిల్ డిసీజెస్‌కి సంబంధించిన సెంట్రలు ఆక్టులో 16 సెక్షనుకి సంబంధించి ఒక ప్రొవిజను వుంది. అలాంటి ప్రొవిజను

ఇన్కార్పొరేటు చేశాను. ఈ ఆక్టులో వెకూనా వుంది వెక్సేషస్‌గా ఎంటరై అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి అవకాశం వుంది సర్రా, ఎపిజూటిక్ వింపాన్జిటిస్ చేరిస్తే నిర్బంధం కలుగుతుంది అన్నారు. అధికారి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తే వాళ్లకు కొంత కట్టడిగా వుండేటట్లు యీమార్పు తీసుకువచ్చాను. గుర్రాన్ని తీసుకుపోతారు. గుర్రాన్ని తీసుకునివెళ్లినతరువాత ఉద్యోగస్తుని పనిష్ చేయవచ్చును. గుర్రాన్ని తిరిగి యివ్వడానికి ప్రొసీజరులో లేదు. ఇది జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. క్రొత్తగా తెచ్చినది కాదు. ఇంతకు ముందు చట్టాలలో యిలాంటి ప్రొవిజను వుంది

శ్రీ యం. పళ్లంరాజు · వెంటనే సమ్మరీగా డిస్పోజలు చేయకపోతే జంతువు డిశ్చేరియరేటు అవుతుంది. కనుక అక్రమంగా కేసుపెట్టారనుకున్నప్పుడు మేజిస్ట్రీటు దగ్గర పెట్టినప్పుడు స్టాంపు డ్యూటీ అక్కరలేకుండా అది డిసైడు చేసి ఓరల్‌గానే యిచ్చి ఆర్డరు యివ్వడానికి అవకాశం కలుగజేశారు. ఏదైనా అక్రమంగా జరిగిన విషయం విషయంలో త్వరితగతిని డిస్పోజల్ కావడానికి తెచ్చాము. దీని వల్ల ఏ విధమైన ప్రమాదం లేదని మనవిచేస్తున్నాను

*Mr. Speaker* . The question is:

"In Section 12 of the Principal Act for sub-section (1) the following shall be substituted:

"Any person whose horse shall have been seized as being diseased may prefer a complaint against the seizure at any time within ten days from the date thereof, to anyMagistrate.

The complaint may be either verbal, in which case the substance of it shall be taken down in writing by the Magistrate, or written upon plain paper and shall be preferred by the complainant in person, or by an agent personally acquainted with the circumstances.

If on examination of the complainant or his agent the Magistrate shall see reason to believe the complaint to be well founded, he shall summon the party complained against, and shall proceed to make a summary enquiry into the case.

If the seizure be adjudged illegal, the Magistrate shall award to the complainant such damages as he may deem to be a reasonable compensation for any loss or injury sustained from the unlawful seizure, together with all expenses incurred by the complainant in

procuring the release of the horse; or if the horse has not been released the Magistrate, in addition to the award of damages shall make an order for their release, and shall direct that the expenses leviable under this Act shall be paid by the Party who made the seizure and that party shall be punishable with imprisonment for a term which may extend to 6 months or with fine which may extend to Rs. 500 or with both."

The amendment was negatived.

*Clauses 3 to 6*

*Mr. Speaker*. The question is :

"That Clauses 3, 4, 5 and 6 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 3, 4, 5 and 6 were added to the Bill.

*New Clause 7*

**Sir M. Pallam Raju :* I beg to move :

"After Clause 6, the following clause shall be added, namely.

Repeal of Andhra Pradesh Ordinance III of 1960

7. (1) The Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Ordinance, 1960 (Andhra Pradesh Ordinance III of 1960), is hereby repealed.

(2) Not withstanding such repeal, anything done or any action taken (including any rule, notification or order issued) in the exercise of any power conferred by or under the said Ordinance shall be deemed to have been done or taken in the exercise of the powers conferred by or under this Act, as if this Act were in force on the day on which such thing was done or action was taken."

*Mr. Speaker :* Amendment moved.

(Pause)

*Mr. Speaker* : The question is :

"After clause 6, the following clause shall be added, namely,

Repeal of Andhra Pradesh Ordinance III of 1960

7. (1) The Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Ordinance, 1960 (Andhra Pradesh Ordinance III of 1960) is hereby repealed.

(2) Notwith standing such repeal, anything done or any action taken (including any rule, notification or order issued) in the exercise of any power conferred by or under the said Ordinance shall be deemed to have been done or taken in the exercise of the powers conferred by or under this Act, as if this Act were in force on the day on which such thing was done or action was taken."

The amendment was adopted.

*Mr. Speaker* : The question is :

"That New Clause 7 as amended do stand part of the Bill."

The motion was adopted.

New Clause 7 was added to the Bill.

*Clause 1*

**Sri M. Pallam Raju* : I beg to move :

"That in Clause 1 of the Bill, for the figures '1959', substitute the figures '1960.'

*Mr. Speaker :* Amendment moved. (Pause).

*Mr. Speaker :* The question is :

"That in Clause 1 of the Bill, for the figures '1959' substitute the figures '1960.'

The amendment was adopted.

*Mr. Speaker :* The question is :

"That Clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, as amended, was added to the Bill.

*Enacting Formula.*

*Sri M. Pallam Raju*: Sir, I beg to move :

"That in the enacting Formula, for the word 'Tenth', substitute the word 'Eleventh'."

*Mr. Speaker :* Amendment moved.

(Pause).

*Mr. Speaker* . The question is :

"That in the enacting Formula, for the word 'Tenth', substitute the word 'Eleventh."

The amendment was adopted.

Enacting Formula, as amended, was added to the Bill.

**Sri M. Pallam Raju* . I beg to move :

"That the Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Bill, 1960, be read a third time and passed."

*Mr. Speaker* · Motion moved.

*శ్రీ పి రాజగోపాలనాయుడు · మంత్రిగారు మొట్టమొదటనుంచి రైతులను నిర్బంధ పెట్టకూడదని చెప్పినందుకు సంతోషిస్తున్నాను. అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ఏర్పాటు శాసనంలో వుండాలి. వారు నా సవరణలు అంగీకరింపక పోయినా రూల్సులోనైనా అధికార దుర్వినియోగానికి వీలులేకుండా అవకాశాలు కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

*Mr. Speaker :* The question is :

"That the Glanders and Farcy (Andhra Pradesh Extension and Amendment) Bill, 1960 be read a third time and passed."

The motion was adopted.

## *The Madras Cattle Disease (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959.*

**Sri M. Pallam Raju :* I beg to move :

"That the Madras Cattle Disease (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

*Mr. Speaker :* Motion moved :

శ్రీ యం. పళ్ళంరాజు : ఇది ఆంధ్రప్రాంతంనుంచి తెలంగాణా ప్రాంతానికి విస్తరింప చేయుచున్న పశువుల రోగనివారణ బిల్లు ఈ బిల్లును కూడ ఆమోదించ వలసినదిగా సభవారిముందర పెడుతున్నాను

*శ్రీ జి ఎల్లమందారెడ్డి · ఈ బిల్లు సందర్భముగా మంత్రిగారినుంచి ఒక చిన్న విషయము తెలుసుకోగోరుతున్నాను. దీనికి సంబంధించిన Veterinary Vaccinators 200 మందిని వినియోగించి వారందరిని సర్వీసునుంచి తొలగించినట్లు తెలుస్తున్నది అది ఎంతవరకు వాస్తవము ? మన రాష్ట్రములో పశువుల రోగనివారణకు అటువంటి Vaccinators అవసరము లేదా ? మారుమూల గ్రామాలలోని పశువులకు వచ్చే రోగాలను నివారించడానికి ఇలాంటి Vaccinators ను పంపి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చు ఏర్పాటు చేయాలిగాని సుమారు ౫, ౬ సంవత్సరాలు సర్వీసు చేసిన తరువాత వారిని ఎందుకు తొలగించారో అర్థము కావడములేదు. ఈ రకముగా తొలగించడము న్యాయము కాదు. కాబట్టి వారిని వెంటనే సర్వీసులోకి తీసుకొని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ యం. పళ్ళంరాజు అధ్యక్షా, పెద్దఎత్తున రాష్ట్ర మంతటా ఈ Vaccination కావాలనే కారణముచేత ఎక్కువ మందిని వేయవలసి వచ్చింది. ఇప్పుడు అంతమంది అవసరంలేదనే ఉద్దేశంతో temporary గా వేసిన 200 మందిని regular Departments లో absorb చేస్తున్నారు. వీలైనంత త్వరలో ఈ 200 మందిని regular Department లోకి తీసుకొనడానికి orders జారీ చేయబడినవి ఒక సంవత్సరములోపల క్రమేణ వీరందరికి ఉద్యోగాలు ఇస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: వారందరిని regular Department లోకి ఒక సంవత్సరములోపల తీసుకుంటామని చెప్పినందుకు సంతోషమే. అంతకు ముందు వారికివున్న సర్వీసును కూడ వుంచాలని నా మనవి.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి . వారందరిని ఒక సంవత్సరములోగా తీసుకొంటామని చెప్పారు. అంతవరకు ఖాళీగావుంటే వచ్చిన వాలుగతురములు పోతాయి. రాష్ట్రవ్యాప్తముగా ఈ పశువులకు రోగాలు రాకుండా తగు ప్రచారము చేయడానికి తోడ్పడుతారు కాబట్టి వీరిని వెంటనే absorb చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఇప్పుడు Cattle Diseases Bill పెడుతున్నారు. ప్రాంతీయంగా కొన్ని diseases వస్తూ వుంటాయి. వీటన్నింటిని ఒక పుస్తకరూపంలో తయారుచేసి రైతులకు అందచేయాలి. పాడి పంటలు

ఎలా ఉపయోగకరముగా వుందో ఆ విధముగా ఇదికూడ ఉపయోగముగా వుంటుంది. పశువులకు రోగాలు వచ్చినప్పుడు రైతులు దానికి సంబంధించిన ఆఫీసర్లకు తెలియచేయాలి. వారికి ఏరోగమో తెలియక దానికి సంబంధించిన ఆఫీసర్లకు తెలియచేయకపోతే వారు తెలియచేయలేదని చెప్పి వారిమీద కేసు పెడతారు. కాబట్టి ఒక పుస్తకరూపములో ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ యమ్. నాగిరెడ్డి : ఈ diseases నివారణకు గాను ప్రభుత్వము కొన్ని చర్యలు తీసుకోవడము జరుగుతోంది. ఈ Cattle diseases కు First Aid Centres అని, veterinary dispensaries అని, touring billets అని రకరకాలుగా పెట్టడము జరుగుతోంది. వీటిని బ్లాకు ఏరియాలలో గాని, నాన్ బ్లాకు ఏరియాలలో గాని పెట్టేటప్పుడు First Aid Centre పెడితేనే రు 750 లు కట్టమంటున్నారు. Veterinary dispensary పెట్టమంటే రు. 1000 లు కట్టమంటున్నారు.

శ్రీ యమ్. పళ్ళంరాజు : అధ్యక్షా, అది ఈ subject కు సంబంధించినది కాదు. ఇప్పుడు తీసివేసిన 200 మందిని త్వరితగతినే absorb చేస్తున్నాము. 6 సంవత్సరముల సర్వీసు వున్నవారిని ముందు, 2 సంవత్సరముల సర్వీసు వున్నవారిని తరువాత absorb చేస్తున్నారు అని మనవి చేస్తున్నాను.

శ్రీ యమ్. నాగిరెడ్డి : Absorb చేస్తారు. అది సరే, ఈ cattle diseases కొరకు పెట్టే dispensaries కు ప్రతిచోట కొంత డబ్బు కట్టమంటున్నారు. ప్రతి సంవత్సరము అలా కట్టమంటూంటే గ్రామాలలో ఎలా కట్టకలుగుతారు.

శ్రీ యమ్. పళ్ళంరాజు : మసూచీ, కలరా వగైరా వాటి prevention కొరకు టీకాలకోసము ఏర్పడిన పథకమది. అది అయిపోయింది. అయిపోయిన తరువాత అందులో వున్న ఉద్యోగులను వేరే తీసుకొంటారు. ప్రతి రోగము ప్రమాదకరముగా వచ్చేది కాదు. ఒక్కొక్క సీజన్‌లో ఈ రోగాలు వస్తాయి. ఆ వ్యాధికాలములో చెప్పవలసినదిగా అటువంటి penal clauses పెట్టారు. పశువులకు వచ్చే వ్యాధులన్నీ క్రోడీకరించవలసిన అవసరం లేదు. Epidemic గా వచ్చే వ్యాధులకు మాత్రమే ఇది పెట్టారని సభ్యులకు మనవిచేస్తున్నాను.

*Mr. Speaker :* The question is :

"That the Madras Cattle Disease (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

The motion was adopted.

*Sri M. Pallam Raju*: I move:

"That the Madras Cattle Disease (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

*Mr. Speaker :* Motion moved

(Pause)

*Mr. Speaker* · The question is :

"That the Madras Cattle Disease (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

The motion was adopted.

*Clauses 2 To 11.*

*Mr. Speaker* . The question is:

"That Clauses 2 to 11 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 to 11 were added to the Bill.

*Clause 1*

*Sri M. Pallam Raju* · I move:

"For the figures '1959' substitute the figures '1960'."

*Mr. Speaker :* Amendment moved.

(Pause)

*Mr. Speaker* · The question is:

"For the figures '1959' substitute the figures '1960'

The amendment was adopted.

*Mr. Speaker :* The question is :

"That Clause 1 as amended do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, as amended, was added to the Bill.

*Preamble*

**Sri M. Pallam Raju :* I move :

"For the word 'tenth' substitute the word 'Eleventh'."

*Mr. Speaker :* Amendment moved.

(Pause)

*Mr. Speaker :* The question is:

"For the word 'Tenth' substitute the word 'Eleventh'."

The amendment was adopted.

*Mr. Speaker :* The question is:

"That the preamble, as amended, do stand part of the Bill."

The motion was adopted.

The preamble, as amended, was added to the Bill.

**Sri M. Pallam Raju* . I move:

"That the Madras Cattle Disease (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a third time and passed."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ జి ఎల్లమందారెడ్డి అధ్యక్షా, దీనికి సంబంధించి డిపార్టుమెంటులో ఒక స్కీము ఉన్నట్లు తెలుస్తున్నది. కనుక దానిని విచారిస్తానని మంత్రిగారు ఒక మాట చెబితే మాకు తృప్తిగా ఉంటుంది. ఆ విషయాన్ని విచారించి వారిని absorb చేయటానికి ప్రయత్నిస్తే మంచిదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ మంత్రిగారు అది తమ ఒక్కరి మీదనే కాకుండా ప్లానింగ్ మంత్రిగారిమీద కూడా ఉందనీ, అందుచేత ఆ విషయాన్ని ఇద్దరూ కలసి ఆలోచిస్తామని చెప్పారు కదా. ఇక దానిమీద చర్చ జరిపితే బాగుండదు. మీకు విపులంగా కావాలంటే ఒక short notice question వేయండి.

శ్రీ జి ఎల్లమందారెడ్డి . అయితే తమ పర్మిషన్‌తో ఒక short notice question ఇస్తాను.

మిస్టర్ స్పీకర్ అలాగే ఇవ్వవచ్చు

శ్రీ షేక్ మౌలాసాహెబ్ . అధ్యక్షా, వాక్సినేటర్సుగా పనిచేసినవారు టెక్నికల్ పీపుల్ ఒక ప్రక్క నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పిస్తామని చెబుతూ, మరోప్రక్క ఉద్యోగంలో ఉన్నవారిని నిరుద్యోగులుగ చేయటం చాలా బాధాకరమైన విషయం. అటువంటివారికి ఒక సంవత్సరం లోపల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పటం విచారకరము. ఈలోగానే ప్లానింగ్ వారితో సంప్రదింపులు జరిపి, మార్చి లోపుగానే వారికి ఉద్యోగాలు కల్పించటానికి మంత్రిగారు తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ ఎన్ వెంకయ్య అధ్యక్షా, ఈ బిల్లు శాసనం కాబోతున్నది ఐతే ఇప్పటికే లక్షలకొలదీ పశువులు గ్రామాలలో దిక్కులేని చావు చస్తున్నాయి జబ్బు ఏమిటో తెలుసుకొని తగిన చికిత్స పొందే అవకాశాలు, విజ్ఞానము రైతులలో లేవు. అలాగే వైద్య సదుపాయములు అందుబాటులో లేవు అందుచేత ప్రమాదకరమైన వ్యాధులను ఒక కరపత్రంగా ప్రచురించి, వైద్య వసతులు అందరకూ ఎంత అందుబాటులో నున్నవో తెలుసుకొనటానికి వీలుగా చికిత్స ప్రదేశాల జాబితాను కూడ ప్రచురించి, అందరికీ అందచేయటం చాలా అవసరం కనుక ప్రభుత్వంవారు ఆ విధంగా చేయాలని మనవిచేస్తున్నాను

శ్రీ యం పళ్ళంరాజా ఆ ప్రయత్నా లన్ని జరుగుతూనే ఉన్నాయి ఆర్థిక ఇబ్బందులవల్ల ఒకేసారి చేయలేని పరిస్థితిలో ఉన్నాము క్రమేపీ చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సభ్యులకు మనవిచేస్తున్నాను.

*Mr. Speaker*: The question is:

"That the Madras Cattle Disease (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a third time and passed."

The motion was adopted

## *The Madras Rinderpest (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959.*

**Sri M. Pallam Raju* : I move:

That the Madras Rinderpest (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

*Mr. Speaker*: Motion moved.

శ్రీ యమ్. పళ్ళంరాజా అధ్యక్షా, తమద్వారా ఈ బిల్లును నేను సభవారి ఎదుట పెడుతూ, ఇది తెలంగాణా ప్రాంతానికికూడా విస్తరణ కావాలని మనవి చేస్తున్నాను. ఈ బిల్లునుకూడ pass చేయాలని సభ్యులందరనూ కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా! ఈ బిల్లు అవసరమే అనుకోండి ఈ Rinderpest వల్ల పశువులు చనిపోతున్నాయి. వాటిని ఆ జబ్బునుండి ఇంజక్షన్స్ ఇచ్చి కాపాడితే మన దేశంలోని మంచిజాతి పశువులను ఇతర దేశాలకు ఎగుమతి చేయటానికి వీలుంటుంది. దానివల్ల కొంత డబ్బు సంపాదించటానికి కూడ అవకాశం కల్గుతుంది. ఇప్పుడు ఈ Rinderpest వ్యాధి వున్నదనే కారణంతో ఇతర దేశస్థు లెవరూ కొనటానికి అంగీకరించటం లేదు. అందువల్ల

ఈ bill ను extend చేయవలసిన అవసరం వుంది. ఈ వ్యాధి నిరోధించటానికి తీసుకొనే చర్యల విషయంలో Act లోని కొన్ని Provisions లో మార్పులు చేయాలని ఇదివరకు చెప్పాము. వాటిని పరిశీలించి కనీసం రూల్స్‌లోనైనా తీసుకు రావాలని మంత్రిగారిని కోరుతున్నాను

*శ్రీ ఎజ. వెంకయ్య : అధ్యక్షా ! మంత్రిగారు ఈ బిల్లు తెచ్చినందుకు చాలా సంతోషంగా వుంది ఒకసారి టీకాలు వేస్తే ఈ వ్యాధిచాలా కాలం వరకు రాకుండా నిరోధింపబడుతుందనేది స్పష్టమే కాని కొన్ని గ్రామాలకు టీకాలువేసే బృందం వెళ్ళినప్పుడు ఆ గ్రామాలలోని పశువులన్నీ అందు బాటులో లేకపోవటమో లేక ఆ సమయానికి గ్రామంలోనివారు తెల్సుకో లేకపోవటమో జరగటంవల్ల దాదాపు సగం పశువులు టీకాలు వేయబడకుండా వుంటున్నాయి. కనుక కొన్ని మాసాల అనంతరం మరొక పర్యాయం వెళ్ళి నిలవవున్న పశువులకు టీకాలు వేస్తే ఆ ప్రజలకు ఉపయోగంగా వుంటుంది. తెలంగాణాలో ఈ వ్యాధి ఎలా నిరోధింపబడుతున్నదో, ఆ చికిత్సవల్ల ఏవిధంగా లాభం వుంటుందో సమగ్రంగా ప్రచారంచేస్తే ప్రజలకు సులభంగా అందు బాటులో వుంటుందని ఆశిస్తున్నాను. అందుచేత తెలంగాణాలో ఈ బిల్లును తీసుకు రాబోయేముందు విరివిగా ప్రచారంచేసి రెండవసారికూడా చికిత్స జరిపే ప్రయత్నం చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యమ్. పళ్ళంరాజు · శ్రీ వెంకయ్యగారు తదితరులు చెప్పిన సలహా లను పాటిస్తూ ప్రభుత్వం శ్రద్ధ తీసికొంటుందని మనవిచేస్తూ ఈ Bill యొక్క first reading pass చేయవలసిందిగా కోరుతున్నాను.

*Mr. Speaker :* The question is:

"That the Madras Rinderpest (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a first time."

The motion was adopted.

**Sri M. Pallam Raju :* I move:

"That the Madras Rinderpest (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"That the Madras Rinderpest (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a second time."

The motion was adopted.

*Clauses 2 to 6*

*Mr. Speaker :* The question is:

"That Clauses 2 to 6 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 to 6 were added to the Bill.

*Clause 1*

*Sri M. Pallam Raju :* I move:

"For the figures '1959' substitute the figures '1960'."

*Mr. Speaker*: Amendment moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"For the figures '1959' substitute the figures '1960'."

The amendment was adopted

*Mr. Speaker :* The question is:

"That Clause 1 as amended do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, as amended, was added to the Bill.

*Preamble.*

*Sri M. Pallam Raju*: I move :

"For the word 'Tenth' substitute the word 'Eleventh'."

*Mr. Speaker*: Amendment moved.

(Pause)

*Mr. Speaker :* The question is:

"For the word 'Tenth' substitute the word 'Eleventh'

The amendment was adopted.

*Mr. Speaker*: The question is:

"That the Preamble, as amended, do stend part of the Bill."

The motion was adopted.

The Preamble, as amended, was added to the Bill.

*Sri M. Pallam Raju :* I move :

"That the Madras Rinderpest (Andhra Pradesh Extension and Amendment) Bill, 1959, be read a third time and passed."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is:

"That the Madras Rinderpest (Andhra Pradesd Extension and Amendment) Bill, 1959, be read a thirh time and passed."

The motion was adopted.

*The Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Bill, 1960.*

*The Minister for Agriculture *(Sri N. Ramachandra Reddy)*: "I beg to move that the Andhra Pradesh Sugarcane (Regulation of supply and purchase) Bill, 1960 be read a first time"

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : మన రాష్ట్రం ముఖ్యంగా వ్యవసాయిక రాష్ట్రం. ఈ వ్యవసాయానికి పరస్పరంగా ప్రత్యక్షంగా సంబంధం ఉన్నటువంటి పరిశ్రమలు కూడా అభివృద్ధికి రావడానికి అవకాశం దొరికింది. ముఖ్యంగా చక్కెర ఉత్పత్తికి అనువుగా ఉన్న మన రాష్ట్రములో దానికి కావలసిన చెరుకును ఎక్కువగా రైతులు పండించడం మొదలు పెట్టిన తరువాత దానికి సంబంధించిన factories కూడా నిర్మాణమైనాయి. కాని ఈ factories కు సంబంధించి చెరుకు సకాలమునకు సక్రమంగా రాకపోవడం, మరికొన్నిచోట్ల factory crushing capacity కి తగినంత చెరుకు రాకపోవడం, మరికొన్ని

చోట్ల, చెరుకు హెచ్చుగా ఉత్పత్తి అయినచోట్ల దానిని factory తీసుకోక పోవడము మొదలైన చిక్కులు కన్పించినాయి తరువాత sugar cane price లో కూడా అప్పుడప్పుడు హెచ్చుతగ్గులు కన్పిస్తూఉండడం జరుగుతున్నది. దీనికి ఒక regular procedure లేనందువలన కొన్ని చిక్కులు కలిగినాయి ఇప్పుడు అమలులో ఉన్న Madras Sugar cane Act ను అనుసరించి కొన్ని మార్పులు తీసుకువచ్చి 1949 లో దాన్ని regulate చేయడానికి ప్రయత్నం చేసినప్పటికినీ దాంట్లో కూడా కొన్ని లోపాలు ఉన్నాయి. ఇక్కడ తెలంగాణాలో Hyderabad Sugar cane Cess Act of 1953 అమలులో ఉన్నది. ఈ రెండిటిని ఏతీరుగా మనకు అనువుగా మార్చాలని ప్రయత్నం చేస్తున్నప్పుడు రైతులలో ఒకవిధమైన ఆందోళనకూడా వచ్చి, దీనికి ఒక కమిటీ వేసి ఆలోచన చేయాలని 1956 జనవరిలో కర్నూలులో రైతుల సమావేశము జరిగి అప్పుడు దానికి ఒక కమిటీ వేయాలని నిర్ణయించి, దానికి శాసన సభ్యులు శ్రీ టి. ఎస్. వెంకటసుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా ఏర్పాటుచేయడం జరిగింది ఆ కమిటీ ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలనచేసి ఒక report కూడా ప్రభుత్వానికి సమర్పించిన విషయం తమందరికి తెలిసిన విషయమే. ఆ కమిటీలో కొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు. State level లో ఒక Advisory Committeeని పెట్టాలని ప్రతి factory కి సంబంధించినంత వరకు ఒక Cane Development Council పెట్టినట్లయితే, ఆ factory అభివృద్ధికావడానికి అవకాశం ఉంటుందని, ఆవిధంగా చేసినట్లయితే, రైతులలో ఉన్న అసంతృప్తిని కూడా తొలగిపోవడానికి అవకాశం ఉంటుందని ఈవిధంగా ఎన్నో ప్రతిపాదనలు వారు చేశారు. కొంత ప్రాంతాన్ని ప్రత్యేకంగా దీనికొరకు ఏర్పాటుచేసినట్లయితే రైతులకు ఈ బాధ తొలుగుతుందని కూడా వారు సిఫార్సుచేయడం జరిగింది. అందులో చెరుకు ఉత్పత్తిదారులు ఎవరైతే ఉన్నారో, వారు register కావాలి, ఆ register చేసుకొన్న రైతులు తమ పంటల యొక్క ఫలితాన్ని factory కి తీసుకొనిపోయినప్పుడు, ధరలు హెచ్చు అయినప్పుడు గాని, తక్కువ అయినప్పుడు గాని ఏ చిక్కు ఉండదని ఆ కమిటీ సిఫార్సుచేయడం జరిగింది. ఇదివరకు Madras Sugar cane Control Act ప్రకారంగానే, ఈ లైసెన్సు వగైరా వ్యవహారం జరుగుతూ ఉండెను. దాని తరువాత Industrial Development and Regulation Act of 1957 వచ్చిన తరువాత దీనికి licensing గాని, ధర నిర్ణయించడం గాని ఇవి కేంద్ర ప్రభుత్వానికి వెళ్ళినతరువాత, కనీసం licensing విషయం రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటుచేయడానికి అవకాశం కల్పించడం జరిగింది. ఇప్పుడు Madras Act లో Section 8 ప్రకారం, ఏదైతే అమలులో ఉన్నదో దానికి reserved area కొంత ఏర్పాటుచేసినారు.

కాని ఆ reserved area లో హెచ్చుగా చెరుకు పండించినప్పుడు, ఆ factories కు crushing capacity ఎంతైతే ఉన్నదో, అంతమాత్రమే వారు చెరుకును స్వీకరిస్తున్నారు, హెచ్చుగాఉండినదానిని స్వీకరించడంలేదు తరువాత ఒక్కొక్కప్పుడు బెల్లంధర హెచ్చుఅవుతూఉంటుంది. అంతేకాకుండా రైతులు ప్రతి సంవత్సరం పంటలు మారుస్తూఉంటారు. ఒక సంవత్సరం చెరుకు పండించినట్లయితే, రెండవ సంవత్సరం వరి పండిస్తూ ఉంటారు. ఎప్పుడైతే తమకు అనుకూలంగా ఉంటుందో అప్పుడు factory కి తీసుకురావడం జరుగుతున్నది, దీని వల్ల factory లో పని సరిగా జరగడానికి వీలులేకుండా పోతున్నది. కనుక దానికి reserve area ఏర్పాటుచేసిన తరువాత అటువంటిచిక్కులు కలగడానికి అవకాశం ఉండదు. ఇప్పుడు రైతులు ఎంతైతే పండిస్తున్నారో, దానిని ఒక్కొక్కచోట factories తీసుకోవడంలేదు. కనుక చెరుకు ఉత్పత్తిదారులు register చేసుకొన్నట్లయితే, ఆ విధంగా register కాబడినటువంటి రైతులు పండించే పంటను, factories కు సక్రమంగా అందించడానికి వీలుంటుంది, అది వారిచేత స్వీకరింపబడుతుంది. తద్వారా ఈ చిక్కులు పోవడానికి అవకాశం ఉంటుంది గనుక T. N. వెంకటసుబ్బారెడ్డిగారి కమిటీ సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని ఒక Comprehensive legislation తీసుకురావాలని చాలా రోజులనుంచి మనం అనుకొంటున్నాము. ఆ విధంగా ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. కనుక, to regulate the supply and purchase of sugar cane and to repeal the Madras Act of 1949 and the Hyderabad Sugarcane Cess Act of 1953, ఈబిల్లును మనం అమలులో తీసుకువచ్చినట్లయితే బాగుంటుంది, రైతులకు ఉండే చిక్కులు తొలగించడానికి వీలు అవుతుంది, crushing period కు సరిగా ఎంతైతేఉత్పత్తి అవుతున్నదోదో, దానినిసకాలానికి అందజేయడానికి కూడా అవకాశం ఉంటుంది కనుక ఇది non-controversial Bill, I therefore request the House to pass the Bill unanimonly.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి . అధ్యక్షా ఇది చాలా ముఖ్యమైనదని మొట్టమొదట గమనించబడలేదు అనుకొంటాను. తరువాత, ఈ విషయంలో 10, 12 సంవత్సరాల ఆందోళన జరిగిన తరువాత, వెంకటసుబ్బారెడ్డిగారి కమిటీ వేయడం, వారి సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు ఈ బిల్లు తీసుకురావడం చాలా సంతోషము. ఇది non-controversial Bill అనేది వాస్తవమే గాని, ఇది చాలా comprehensive Bill. మొత్తం sugarcane వ్యవహారం, registration, control చేసే విధానం, ఇవన్నీ ఉన్నాయి కాబట్టి దీనిని Select Committee కి పంపించవలసినదిగా మేము ప్రతిపక్షం తరపున

మంత్రిగారిని request చేసినాము. వారుకూడా దానికి అంగీకరించారు కాబట్టి, దీనిమీద ఈవేళ, రేపు ఒకగంట చర్చ జరిగిన తరువాత, దీనిని తప్పకుండా Select Committee కి పంపించాలని నేను మనవి చేస్తున్నాను

**శ్రీ పి రాజగోపాలనాయుడు**. అధ్యక్షా, ఈ చెరుకు ఉత్పత్తిదారులకు, factory యజమానులకు ఇదివరకు ఈ విషయంలో చాలా సంఘర్షణ జరుగుతూ ఉండేది. 1949 సంవత్సరం వరకు ఇది చాలా సంఘర్షణకు దారి తీయడమే కాకుండా, గొప్ప కలహాలకు కూడా దారితీసింది ఆనాడు ఉన్నటువంటి పరిస్థితులలో. అప్పుడు బెల్లం ధరలు ఎక్కువగా ఉండడంవల్ల, రైతులు తమ చెరుకునంతా కూడా బెల్లము ఉత్పత్తికి వినియోగిస్తూ ఉండేవారు అందువల్ల factories కు చెరుకును అమ్మితీరవలసిందని వారు పట్టుపట్టారు. ఎప్పుడైతే factory యజమానులు రైతులను నిర్బంధన చేయడానికి పూనుకొన్నారో, అప్పుడు రైతులు ప్రభుత్వాన్ని ఒకవిషయం అడిగారు. ఎప్పుడైతే factory owners తమకు నిర్బంధంగా చెరుకు యివ్వాలని అంటున్నారో, అప్పుడు కనీసం దాని ధర నిర్ణయిస్తే తప్ప, సాధ్యం కాదని రైతులు కోరినారు. అప్పుడు శ్రీ ఓమాండూరు రామస్వామిరెడ్డిగారు Composite Madras State కు ముఖ్యమంత్రిగా ఉండినారు. వారు ఈ విషయాలన్నీ పరిశీలనచేసి రైతులకు, factory యజమానులకు కలహం కలగకుండా, రైతులకు నష్టం కలుగకుండా మొట్టమొదటసారిగా ఒక శాసనాన్ని తీసుకువచ్చారు. అందువల్ల తప్పని సరిగా వారిని రైతు లందరు కూడా అభినదించవలసిన అవసరమున్నది.

రెండవ విషయం ఏమంటే, అందులో వచ్చిన లోటుపాట్లు సవరించడానికి, మార్పులు చేయడానికి వెంకట సుబ్బారెడ్డిగారి అధ్యక్షతక్రింద ఒక కమిటీని వేసినారు. వారి రిపోర్టుమీద ఒక సమగ్రమైన శాసనాన్ని తెచ్చామని మంత్రిగారు చెబుతున్నారు. అది సంతోషకరమైన విషయం. ఈ బిల్లు సెలెక్టు కమిటీకి పోతుందిగనుక వారు ఆలోచించుటకు వీలుగా ఉండేట్లు కొన్ని విషయాలు మనవిచేస్తాను.

ఇంతకుముందు ఉన్న చట్టాలు, హైదరాబాద్ సెస్ ఆక్టు, షుగర్ కేన్ ఫాక్టరీస్ కంట్రోల్ ఆక్ట్-ఈ రెండూ సమన్వయపరచి, వెంకటసుబ్బారెడ్డి కమిటీ సిఫార్సులు కూడ సమన్వయుపరచి యీ బిల్లు తెచ్చారు. ఇందులో ఒక ముఖ్యమైన విషయం. Cane Development Councils ఉండాలనేది అంగీకరించినందుకు ప్రభుత్వమును అభినందించవలసి యున్నది. Council Fund ను గురించి "Contributions made by the factories and cane growers

Co-operative societies at the prescribed rates" అని ఉన్నది. prescribed rates అంటే అది ఎంతో, తెలియకుండ ఉన్నందున, దీనిని ఆమోదించాలంటే భయం కలుగుతోంది. prescribed rates ఏమిటో specific గా చెబితే మంచిది. contributions ఎంత యివ్వాలో తెలియుట లేదు. తరువాత sugar cane మీద హెచ్చుగా సెస్ విధించబోతున్నారు. అనంతరామన్ కమిటీవారుకూడ యింకా హెచ్చు చేయాలని సిఫార్సు చేశారు. ఈ విధంగా సెస్ విపరీతంగా పెంచుతూ, యింకా యితరత్రా contributions మొదలైనవి యివ్వాలంటే, అవి ఎంత తీసుకొనేది specific గా తెలియజేస్తే తప్ప ఆమోదించుటకు వీలులేకుండ ఉన్నది ఇదంతా రూల్సు క్రింద తీసుకు వచ్చి యివి prescribe చేయుటకు executive authorty కి అధికారం యిచ్చే కంటే యీ చట్టంలోనే స్పష్టంగా prescribe చేయవలెనని మనవి చేస్తున్నాను.

స్వంతంగా factories నిర్మించుకొన్న యజమానులకు, వారి factories క్రింద reserved area ఉంటుంది ఆఏరియాలో పండించిన చెరుకును factories కు తీసుకొంటారు. కాని Co-operative Sugar Factories ఉన్నవి. అందులో shares కొనుక్కొన్నవారి నుంచి తప్పకుండ చెరుకు తీసుకొంటామని హామీ యిచ్చి shareholders చేర్పించారు. Factory zone లో చెరుకు పంటకు contiguous area 10 మైళ్ళవరకు ఉంటోంది. Co-opertive Sugar factories విషయంలో చూస్తే ఉదాహరణకు చెబుతాను: చిత్తూరు కో-ఆపరేటివ్ షుగర్ ఫాక్టరీ పెట్టబోతున్నారు. అందులో 50, 60 మైళ్ళ నుంచి షేర్ హోల్డర్సును తీసుకొన్నారు. Factory Zone నిర్ణయం చేసేటప్పుడు ఆ share holders నుంచి తప్పకుండ తీసుకొంటారా? లేక reserve area లో ఉన్నవా రందరినుంచి తీసుకొంటారా? ఇది ambiguous గా ఉంది Shares కొన్నవారిని గురించి ఏమి చేయబోతున్నారో స్పష్టంచేయాలి. Cane growers ను రెండు భాగాలుగా చేసి సక్రమమైన విధానం అనుసరించకపోతే చాల చిక్కులు వస్తాయి.

చెరుకు పండించే భూములు సర్వే చేసినప్పుడు చెల్లించ వలసిన సొమ్ము గురించి ఉన్నది. Survey Settlement Act అమలు జరిపినప్పుడు ఎకరానికి రు. 20 లు అయ్యేది. రైతు కట్టాలి. ఇప్పుడు యీ సర్వేకు ఎంత అవుతుందో చెప్పలేదు. అర్ధభాగం ఫాక్టరీవారు, ¼ భాగం రైతు, ¼ భాగం గవర్నమెంటు భరించాలని ఉన్నది. అసలు మొత్తం సర్వే ఖర్చులు ఎంత అవుతాయో మంత్రిగారు చెప్పాలి. Financial memorandum లో కూడ ఈ భోగట్టా లేదు. ఈ వివరా అన్నీ మొత్తం delegated legislation

క్రింద తీసుకు రావాలంటే, అలాంటి అధికారం యివ్వడానికి ఈ అసెంబ్లీ ఎందుకు వప్పుకోవలెనో తెలియుటలేదు.

చెరుకు అమ్మకమునకు సంబంధించి శ్రీ ఓమండూరి రామస్వామి రెడ్డియార్ గారు చేసిన చట్టంలో అమ్మకం చేయాలని స్పష్టంగా చట్టంలో పొందుపరచారు. ఈ బిల్లులో ఒక అడ్వైజరీ కమిటీని ఏర్పాటుచేసి, అందులో ఫలానివారు ఉంటారని చెప్పారు కాని ఎలా purchase చేయా లనేది delegated legislation కు యిచ్చారు.

Fixation of price విషయము ఉన్నది ఈ అధికారము సెంట్రల్ గవర్నమెంటు తీసుకొంటోంది. Fix చేసిన ధరగాక అధిక ధర యివ్వాలని రైతులు ఆందోళన చేశారు. Extra price, బోనస్ క్రింద ఇవ్వాలని రైతులు ఆందోళన చేస్తే గవర్నమెంటు ఆమోదించింది దానికి Sigma formula అని ఉన్నది కాని అది statutory గా చేయనందున యిబ్బందిగా ఉన్నది, statutory గా చేయాలి. దానిని ఆమోదించిన తరువాత price linking formula అని సెంట్రల్ గవర్నమెంటు తీసుకురావడానికి ప్రయత్నించింది. కాని 1958-59 లో గాని, 1959-60 లో గాని బోనస్ యివ్వడానికి వీలు లేని formula ఒకటి సెంట్రల్ గవర్నమెంట్ కనిపెట్టింది. ఈ Price linking formula చాల cumbersome గా ఉన్నదని దేశంలో ఆందోళన చెలరేగింది. మరల 1960 లో ఒక కమిషన్ వేసి యిందులో ఉన్న మంచి చెడ్డలు ఆలోచించ మన్నారు. ఈ విధంగా రెండేండ్లనుంచి price linking formula ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తామని చెబుతూ అటువంటి formula ఏమీ కనిపెట్టకుండా రైతులకు బోనస్ రాని పరిస్థితి కలుగజేశారు. ఇంతకుముందు అలవాటులో ఉన్న పద్ధతి తీసివేశారు. ఇంకొక formula fix up చేయలేదు. రెండు సంవత్సరాలనుంచి రైతులకు బోనస్ దొరకుటలేదు. కనీసం యీ సంవత్సరంలోనైనా, మూడు సంవత్సరాలకూ బోనస్ వచ్చేట్లు statutory provision పెట్టాలని కోరుతున్నాను. లేనిచో ఫాక్టరీవారినుంచి బోనస్ వసూలు చేసేందుకు వీలుండదు. Sigma formula ప్రభుత్వం అంగీకరించి మంత్రులు శ్రద్ధ తీసుకొన్నప్పటికి కూడ రైతులకు ప్రయోజనం లేక పోయింది. అందువల్ల statutory గా చేయాలి.

రైతునుంచి చెరుకు delivery తీసుకొన్న తరువాత వెంటనే అతనికి ధర చెల్లించవలెనని, లేనిచో land revenue recover లో చేసినట్లు వసూలు చేస్తారని ఒక provision పెట్టారు. Price linking formula వస్తుందని దానిని statutory గా చేయాలని కోరుతున్నాను. ఈ ఆలస్యానికి రైతులు

ఆందోళన చెందుతున్నారు. బోనస్ కూడ వెంటనే యివ్వకపోతే land revenue recover చేసినట్లు చేయుటకు provision పెడితే బాగుంటుందని అనుకొంటున్నాను. చెరుకు అమ్మకం గురించి రూల్సులో వివరించుటకు వదిలి వేయకుండ, ఫలాని విధంగా చేయబోతున్నామని, the manner of purchase of sugar cane గురించి ముందుగా చెప్పాలి. Reserved Areas fix చేయ వలసి వచ్చినప్పుడు బయటినుంచి వత్తిడి వచ్చినందువల్ల కొన్ని గ్రామాలను చేర్చడము, కొన్నిటిని తొలగించడం చేస్తూ వచ్చారు. Factory Zone fix up చేసినతరువాత crushing season లో దానిని విస్తృతి చేయడానికి, తగ్గించ డానికి Cane Commissioner కు అధికారం యిస్తున్నారు దీనివల్ల చిక్కులు ఏర్పడతాయి. ఈ విషయాలన్నీ సమగ్రంగా సెలెక్టు కమిటీ స్టేజిలో ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: అధ్యక్షా, ఈ బిల్లు చాల ముఖ్యమైనది. ఇంతకు ముందు ఒక గంటలో నాలుగయిదు బిల్సు పాస్ చేసినాము. ఇదికూడ అటు వంటిదే ఒక చిన్న బిల్లు అనుకొని ఎజెండాలో చేర్చినారని అనుకొన్నాము.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు 7 గంట అయినది. రేపు మాట్లాడవచ్చును. రేపు యీ బిల్లును జాయింట్ సెలెక్టు కమిటీకి పంపి తక్కిన బిల్సు తీసు కొందాము. రీజియనల్ కమిటీకి పంపవలసినవి ముందు తీసుకొందాము తిరిగి రేపు ఉదయం 9 గంటలకు సమావేశమవుదాము,

*(The House then adjourned to meet again at* 9.00 *a. m. onTuesday the 29th November,* 1960).